
# నవభూమి

## జిల్లా అనుబంధం

11 ఆగస్టు,2025 సోమవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in



# ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతం

## ❑ కొత్తగూడెంలో 30 ఏళ్లుగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సూర్య ప్రకాశరావు సేవలు

**కొత్తగూడెం ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** హృద్రోగ వైద్య నిపుణులు, కేర్ ఆసుపత్రి ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి. సూర్య ప్రకాష్ రావు గత 30 ఏళ్లుగా కొత్తగూడెం, పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. సింగరేణి, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల ప్రజలకు ఆయన సేవలు సుపరిచితం. గిరిజన, మారుమూల ప్రాంతాలు, అలాగే పారిశ్రామిక ప్రాంతాల ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఆయనకు అత్యంత ప్రీతిపాత్రమైన విషయం. బైపాస్ సర్జరీ లేకుండానే యువకులలో 100 శాతం గుండె బ్లాక్‌లను తొలగించగల ఒక ప్రత్యేకమైన పద్ధతిలో చికిత్స చేయడంలో డాక్టర్



రావు అగ్రగామిగా ఉన్నారు. ఆయన ఈ విషయంపై విస్తృత పరిశోధనలు చేసి, 2004 నుండి ఇండో జపనీస్ సి టి ఓ క్లబ్, కాక్టో (కాంప్లెక్స్ అంజియో ప్లాస్టి సి టి ఓ) మరియు వి ఎస్ పి, పీసీఐ అకాడమీలలో వర్క్‌షాప్‌లు నిర్వహించి భారతదేశంలో 5,000 మందికి పైగా కార్డియాలజిస్టులకు శిక్షణ ఇచ్చారు. 2004 నుండి డాక్టర్ రావు 45,000 కు పైగా ట్రాన్సరాడయల్ ప్రొసీజర్స్ విజయవంతంగా నిర్వహించి, ఈ పద్ధతిలో అనేక మంది కార్డియాలజిస్టులకు శిక్షణ ఇచ్చారు. దేశంతో పాటు ఆసియా,ఫసిఫిక్ దేశాలలోని రోగులకు కూడా ఆయన తన సేవలను అందిస్తున్నారు. గుండె జబ్బులపై అనేక పరిశోధనా పత్రాలను రచించిన ఆయనకు టాప్ మోస్ట్



హెల్త్‌కేర్ గ్లోబల్ అవార్డు, డిస్టింగ్యుయిష్డ్ ప్రాక్టర్ అవార్డు, రోటరీ ఇంటర్నేషనల్, కిన్నెర ఆర్ట్స్ అవార్డులు, వొకేషనల్ ఎక్సలెన్స్ తో పాటు మరెన్నో పురస్కారాలు లభించాయి. కొత్తగూడెం ప్రాంతంలో 30 సంవత్సరాల సేవలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈ ప్రాంత ప్రజలపై ఉన్న అనుబంధంతో డాక్టర్ రావు గారు ఐ ఎం ఏ కొత్తగూడెం కేర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా కార్డియాక్ క్యాంపును నిర్వహించారు. స్థానిక ప్రజలకు ఈ శిబిరం ద్వారా ఎంతో సహాయం అందుతుందని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం, కొత్తగూడెం కే సి ఓ ఏ క్లబ్‌లో నిర్వహించారు. ఇందులో జిల్లా కలెక్టర్ జీతేష్.వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, ఎమ్మెల్యే లు కూనంనేని సాంబశివరావు, రాందాస్ నాయక్, డాక్టర్ తెల్లం వెంకటరావు పాల్గొన్నారు.ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె సంబంధ వైద్య శిబిరం విజయవంతం అయింది.





# ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

## ❑ మారుమూల పల్లెలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయాలి
## ❑ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
## ❑ కెసిఓఏ క్లబ్బులో కేర్ ఆస్పత్రుల వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం ఆగస్టు 10 నవ భూమి ప్రతినిధి:** ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేదవర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని, ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరు వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం వారు పట్టణంలోని కెసిఓఏ క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయకోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపారకోణంలో మలుచుకునే విధానానికి స్వస్తిపలకాలని సూచించారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని, ఈసిజి, టూడీ ఏకో, జిఆర్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్ తదితర విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిషత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శిభిరం కోఆర్డినేటర్ డాక్టర్ వి సూర్యప్రకాశరావు, స్థానిక వైద్యులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో దేవాదులకు అత్యంత ప్రాధాన్యత

## ❑ విడతలవారీగా నిధుల మంజూరు
## ❑ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మధిర నవభూమి ప్రతినిధి ఆగస్టు 10:** ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి జే చొక్కారావు దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగినది. దేవాదుల ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి, పెండింగ్ బిల్లులు కలిపి మొత్తం వంద కోట్ల రూపాయలు ఉన్నాయని చెబుతున్నారు. వాటిని విడతాలవారీగా విడుదల చేస్తాము. ఇందుకు సంభందించిన వివరాలను అధికారులు వెంటనే పంపాలి. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని 17 నియోజక వర్గాలకు సాగునీరు అందుతోంది. రైతులకు ఇబ్బందులు రాకుండా ఏడాదిలో రెండు సీజన్లకు సాగు నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా అందించాలని.. అందుకు తగినవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా నిర్మాణం చేపట్టినా.. మరింత పెరిగి ప్రస్తుతం ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. సాగు నీటి ఆయకట్టు ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రత్యేక దృష్టి సారించి.. అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని..త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను. అలాగే పెరిగిన ఆయకట్టుకు కూడా నీరు అందించేలా ప్రణాళికలు చేయాలని కోరుతున్నాను. గతంలో ఇక్కడ 38 టీఎంసీల స్సామర్థ్యం ఉండగా..
ఇప్పుడు 78 నుంచి 80 టీఎంసీల అవసరం అవుతుందని చెబుతున్నారు.. దాని గురించి కూడా ఇరిగేషన్ మంత్రి ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా.. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవరెడ్డి, మురళి నాయక్, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎంపీ బలరాం నాయక్ పాల్గొన్నారు.



## ఆదిదేవుడు విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరికీ ఉండాలి..

### శుభం జరగాలి

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**





**పాల్వంచ ఆగష్టు 10 నవభూమి ప్రతినిధి:** ఆదిదేవుడు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలనీ, అందరికీ శుభం జరగాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ గడియకట్టలోని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల పనులు ప్రారంభం సందర్భంగా ఆదివారం కర్రపూజ జరిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏ పనైనా ప్రారంభానికి ముందు గణేష్ పూజ చేస్తే ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మంచి జరుగుతుందన్నారు. నిర్వాహకులు గణపతి ఉత్సవాలను నియమనిష్టలతో జరిపి దైవ కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడియకట్ట పెద్దలు బి శేషగిరిరావు, బి పాపారావు, ఏ భాస్కర్, వి రమేష్, ఎం శరత్, ఆర్ మల్లేష్, ఏ వెంకట్రావు, వినయ్, కె బాబురావు, పి నాసరయ్యలి, తోపాటు లిఉత్సవ కమిటీ సభ్యులు జి వెంకటేశ్వర్లు, బి అన్వేష్, జి ప్రవీణ్, బి సాగర్, కె నాగరాజు, బి ప్రశాంత్, పి బాలాజీ, కె రఘు, బి జగన్, బి బాలా, ఆర్ శంకర్ రెడ్డి, ఎం రమేష్ కాలనీ మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లిలో ఘనంగా బోనాల పండుగ



**చింతకాని, నవభూమి, ఆగస్టు 10:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. యాదవ కుల పెద్ద రేఖ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తొలి బోనం సమర్పించగా గ్రామస్తులందరూ తమ ఇష్టదైవానికి బోనాల తో పాటు పసుపు, కుంకుమలు సమర్పించి ఇష్టదైవాన్ని పూజించుకున్నారు. అంత ముందు గ్రామంలో మంగళ వాయిద్యాలు, డీజే లతో ముత్యాల తల్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తమ ముడుపులను సమర్పించుకున్నారు. బోనాల పండుగ గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మహిళలు గ్రామం సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఇనుకుల్ల నాగ సూరారెడ్డి, అలవాల జనార్దన్ రావు, రేఖం అచ్చయ్య, లింగం రాధాకృష్ణ, మేకల సత్యనారాయణ, కొమ్మినేని నాగేశ్వరరావు, లింగం రంగారావు, లింగం తిరుపతిరావు, మొదటి వెంకటేశ్వర్లు మండే లింగయ్య మేకల ప్రసాదరావు, దారగాని రామారావు, అలవాల వెంకట నరసయ్య, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన రాఖీ పండుగ

- ఆనంద ఉత్సవాల మధ్య ఆడపడుచులు
- ఆత్మీయత అనురాగాల మధ్యన అన్నా చెల్లెలు అక్కా తమ్ముడు అనుబంధాల పండుగ
- తరాలు మారిన తరగని ఆడపడుచుల అభిమానం
- అదే మన తెలుగు ఇంటి రాఖీ పండుగ గొప్పతనం



**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 9 –** తిరుమలాయపాలెం మండలం వ్యాప్తంగా శనివారం రాఖీ పండుగ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ప్రతి కుటుంబంలోని బాధపడుతున్న ఆనందోత్సవాల నడుము తమ అన్న తమ్ములకు చేతికి రక్షాబంధనం కట్టి ఆడపడుచుల అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగింటి ఆడపడుచుల సంప్రదాయబద్ధమైన తరాలు మారిన తరగని చిరునాముగా ఈ రాఖీ పండుగను రెండు తెలుగు రాష్ట్రాలలో ఘనంగా నిర్వహించుకుంటారు. తెలంగాణలో ప్రత్యేకంగా రాఖీ పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది తెలంగాణ పౌరుషాల పోటీగడ్డకు రాఖీ పండుగ రక్షాబంధనం కట్టిన ఆడపడుచులకు నిలువెత్తు అద్దంలో నిలుస్తుంది. చరిత్ర పుటలలో రాఖీ పండుగకు చాలా గొప్పతనం ఉంది ఆస్తుల కోసమో ఐశ్వర్యల కోసమో కాకుండా అనుబంధాల మధ్య అన్న చెల్లెలు ఆత్మీయత



అనురాగాల మధ్య కుటుంబాలు సంతోషంగా గడపాలని ఇంటి ఆడబిడ్డలు ఇలివేలుపు దేవతలుగా అన్నల యొక్క అభిమానానికి రక్షణ కవచంగా ఉంటారని ప్రత్యేకత ఈ రాఖీ పండుగను గ్రామాలలో పెద్ద ఎత్తున జరుపుకుంటారు ప్రతి కుటుంబంలోనూ ఈ పండుగ ఆనవైతిని ప్రతి సంవత్సరం శ్రావణమాస





పౌర్ణమి నాడు ఆనవాయితీగా జరుపుకుంటారు. చిన్న పెద్ద ముసలి ముతకని తారతమ్యం లేకుండా తెలుగింటి సంప్రదాయ బద్ధంగా ఈ రాఖీ పండుగను అక్కలు చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీ పువ్వులు కట్టి రక్షబంధన్ యొక్క గొప్పతనాన్ని ఆడపడుచుల యొక్క విమానాన్ని కుటుంబాలలో నిలువెత్తు చూపిస్తూ ఉంటారు.

# బోనం ఎత్తిన పాండురంగాపురం జనం

- హాజరైన గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు
- రమేష్ రాథోడ్



**పాల్వంచ రూరల్ ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండల పరిధి పాండురంగాపురం లో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనం ఎత్తినారు. ఈ సందర్భంగా పోతురాజు, గ్రామ దేవతల డిజే పాటలతో నృత్యం చేస్తూ ర్యాలీగ వెళ్లి గ్రామ%శీ%లో మహిళలు బోనం మొక్కులు చెల్లించినారు. ఈ సందర్భంగా గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం గ్రామ సఖ్యత, అందరూ బాగుండాలి అనే ఆలోచనలు, పల్లె పచ్చగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గుగులోత్ బాలు, భూక్య హుస్సేన్ నాయక్, ఇస్లావత్ దేవి, బానోతు లక్పాతి,





జగదీష్ కుమార్, ఇస్లావత్ బాలు, ఇస్లావత్ లాలు, సోడి, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, బానోతు కుమార్, బానోత్ లక్ష్మణ్, అంగోత్ హుస్సేన్, గుగులోత్ కిషోర్, బానోత్ చందర్, బానోత్ కుమార్ భావ సింగ్ భూక్య మంగ్య నాయక్ హరి బానోతు జబ్రులాల్ తదితరులు పాల్గొన్నారు

# ఏఎస్‌జె కమిటీ ఆధ్వర్యంలో సాబీర్ పాషా ఘన సన్మానం

**కొత్తగూడెం ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా మూడోసారి సాబీర్ పాషా ఎన్నికైన సందర్భంగా,గాజులరాజం బస్తీ కమ్యూనిటీహాల్ లో అహలే సున్నతుల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సాబీర్ పాషా ను పట్టణ సమితి 3 టౌన్ ఏరియా కార్యదర్శి యూసుఫ్ లను ఘనంగా సన్మానించారు. మాజీ కౌన్సిలర్ సిపిఐ టౌన్ కార్యదర్శి యూసుఫ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, మైనారిటీల మీద ఎనలేని ప్రేమ ఉందని, పేద వారి ఇంటిపెద్ద బిడ్డగా ప్రతిపని చేసి పెడతారని కొనియాడారు. ఎర్రజెండా ఎంత బలంగా ఉంటే సమాజానికి అంత మంచిదన్నరు. ఈ కార్యక్రమంలో ఏఎస్జె ప్రెసిడెంట్ కరీం, వైస్ చైర్మన్ గౌస్ మోహియుద్దీన్, ఏ ఎస్ జె టౌన్ ప్రెసిడెంట్ షమ్మీ, యాఖుబ్ ఖాద్రి,పెద్దలు అలీమోద్దీన్, మౌలానా,



షఫీ, ఉస్మాన్, అబ్దుల్ రెహ్మాన్, నదీమ్, మసూద్, అన్వార్ ఖాన్, వహీద్ పాషా, తాజుద్దీన్, శుభాకాంక్షలు తెలిపారు.

## బోనమెత్తిన కోనేరు







**కొత్తగూడెం ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం లో పల్లా రాజానర్సు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన శ్రావణమాసం బోనాల జాతర ఊరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ పాల్గొన్నారు. ఆయన బోనమెత్తుకున్నారు.

## ధన్బాద్ గ్రామ పోచమ్మ తల్లికి, శ్రావణ మాస బోనాలు సమర్పించిన మహిళలు

**రుద్రంపూర్ ఆగస్టు 10 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామ పంచాయతీలో గ్రామ పొలిమేరలో స్వయంభుగా కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లికి ధన్బాద్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో డోలు, డప్పుల వాయిద్యాలతో మేళ తాళాలతో ఎంతో ఘనంగా వివిధ రకాల ప్రసాదాలతో అమ్మవారికి వాయినాలు ఇచ్చి ప్రతి ఇంటిని అష్టైశ్వర్యాలతో సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండేలా మమ్ములను దీవించమని కోరారు. మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి మేకను బలిగా సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ధన్బాద్ గ్రామ పెద్దలు కీర్తి రవీందర్, నాగేష్, సరయ్య, సీతారాములు, రచ్చ రవి, బంటి, సరేల సాయి, కడలి శ్రీనివాస్, నరేష్, శ్రీరాములు, రాము, నగేష్, జార్జి, ఈశ్వర్, నాగ, సౌజన్య, నాగలక్ష్మి, పద్మ, శివ శృతి నాయక్, తులసి, శ్రీదేవి నాయక్, కీర్తి రాజ్యలక్ష్మి, అశ్విని, సుజాత, శ్రీదేవి, భవ్య, తులసమ్మ, తార, తరుణి, మౌనశ్రీ, తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా డాక్టర్ నయీామ్ ఖురేషి పుట్టినరోజు వేడుకలు

**కొత్తగూడెం ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయీామ్ ఖురైషి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఓల్డ్ డిపో వద్ద ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు, మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు విద్యా, వైద్యం, పెళ్లిల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారని, అనేక మందికి ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నారని వివరించారు.

అనేక మందికి పెన్షన్లు ఇస్తూ, అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఎంతోకాలంగా కాంగ్రెస్ నమ్ముకుని నయీామ్ ఖురేషికి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, టి యు డబ్ల్యు జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త కాశీ విశ్వేశ్వరరావు, ఉర్దూఘర్ కార్యదర్శి మొహమ్మద్ షరీఫ్, రంజాన్ ఖాన్, ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం.ఏ. రజాక్, పాషా భాయ్, అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, సీనియర్ జర్నలిస్టు వహాబ్, ఏటియుసి నాయకులు బాబు జానీ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు షమీవుద్దీన్, మొహమ్మద్ యాకుబ్ ఖాద్రి, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ సిరాజ్, నిసార్, జమాల్, హమీద్, అంకుష్ ఖాద్రి ఫరీద్, ఇబ్రహీం, అష్రఫ్, మొహమ్మద్ ఇక్బాల్, జునేద్ ఆలం ఖురేషి, జుబేద్ ఆలం ఖురేషి, రహీమ్ ఖురేషి (లడ్డూ), జైన్ కఖురేషి రామవరం మదీనా మజీద్ అధ్యక్షులు ఉస్మాన్, కార్యదర్శి అంకుష్, సయ్యద్ మోయిన్ తదితరులు పాల్గొన్నారు.













## మహిళల పట్ల భక్తి, విశ్వాసాన్ని ప్రతిబింబించే పండుగ బోనాలు

- శ్రావణమాస బోనాల పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- కొత్తగూడెంలో ఘనంగా శ్రావణమాస బోనాల జాతర



**కొత్తగూడెం ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** మహిళల పట్ల భక్తిని, విశ్వాసాన్ని, నమ్మకాన్ని ప్రతిబింబించే పండుగ శ్రావణ మాస బోనాల పండుగ అని, మహిళల ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు అనాదిగా జరుపుకుంటున్న బోనాల పండుగని నేటితరం సైతం రెట్టింపు ఉత్సహంతో ప్రతీఏటా జరుపుకోవడం అభినందనీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా ఆదివారం పోచమ్మతల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని లేపాక్షి సెంటర్ నుంచి లక్ష్మీదేవిపల్లి పోచమ్మ తల్లి దేవాలయంవరకు బోనాలతో మహిళలు భారి ర్యాలీ నిర్వహించారు. జాతరను ప్రారంభించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ మహిళలు ఈ ఉత్సవంలో చూపించే భక్తి, శ్రద్ధ మన సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని, మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. సమాజంలో స్త్రీల భద్రత, గౌరవం, సమానత్వం కోసం మనమందరం కలిసికట్టుగా కృషిచేయాలని, ఈ బోనాల పండుగ ప్రతి ఇంటికి 'సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం 'తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పల్లా రాజనర్సు, రాచర్ల శ్యామ్, అభిరాం, కళ్యాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్-నవభూమి:** హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8లో తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండగ తీజ్, అని భక్తి శ్రద్ధలతో జరుపుకోవలన్నారు.తీజ్ పండగ సందర్భంగా ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉంది

# వైద్య ఆరోగ్య సిబ్బంది విధులను నిర్లక్ష్యం చెయొద్దు

## ■ ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య



**గార్ల, నవభూమి, ఆగస్టు 10:** వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని వీడి బాధ్యతాయుతంగా రోగులకు సేవలు అందించాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు. గార్ల బస్టాండ్ ఆవరణలో ఆదివారం మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బోధ వ్యాధి (ఫైలేరియా) నివారణ పై అవగాహన సదస్సు తో పాటు మందుల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎంతో ఉన్నత లక్ష్యాలను ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది ఈ ఫైలేరియా నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ముమ్మరంగా ప్రచారం నిర్వహించాలని, ఇందులో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. దోమ కాటు వల్ల ఈ ఫైలేరియా వ్యాధి వ్యాపిస్తుందని, పరిసరాల పరిశుభ్రత, మురుగు నీరు నిల్వ లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, గ్రామ పంచాయతీలు, ఆశా, వైద్య, ఆరోగ్య సిబ్బంది పారిశుద్ధ్యం ప్రజలకు అవగాహన కలిగించడం, వ్యాధి సోకితే జరిగే పరిణామాలను ప్రజలకు వివరించాలని కనకయ్య సూచించారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధులను సక్రమంగా నిర్వహించని వైద్య ఆరోగ్య సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడ వద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులకు ఆయన సూచించారు. గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది నియామకం తో పాటు పోస్టుమార్టం గదిని ప్రారంభోత్సవం, రోగులకు అవసరమైన సదుపాయాల కల్పన కు కృషి చేస్తానని, దీనిపై జిల్లా అధికారులు నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాం బాబు, మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రవి రాథోడ్, డి సి హెచ్ ఎస్ చింత రమేష్, డి పి ఓ హరిప్రసాద్, ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్ కుమార్ జాదవ్, పాల్గొన్నారు.

# జయశ్రీని ఆశీర్వదించిన చింతకాని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు దంపతులు



**చింతకాని, నవభూమి, ఆగస్టు 10:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో లింగం నాగేశ్వరరావు -పద్మ దంపతుల కుమార్తె జయశ్రీ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, స్వాతి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై జయశ్రీ ని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులకు, కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగం నరేష్, లింగం తిరుపతిరావు, కొమినేని నాగేశ్వరరావు, లింగం రంగారావు, మేకల ప్రసాదరావు, లింగం వెంకటేశ్వర్లు, మేకల తిరుపతి, మేకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రజావాణి: కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కొత్తగూడెం ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# క్రైండ్లీ రూరల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**ఎర్రుపాలెం, నవభూమి ,ఆగస్టు10 -** మండల పరిధిలోని కొత్తపాలెం బీసీ కాలనీ నందు క్రైండ్లీ రూరల్ వెల్ఫేర్సొసైటీవారిఆధ్వర్యం లో పేద,అనాథ విద్యార్థులకు విద్యా సామాగ్రిని ఆదివారం పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన నోటు పుస్త కాలు,పెన్నులు పెన్సిల్లు,విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సొసైటీ గౌరవఅధ్యక్షులు మున్నంగి శారద మాట్లాడుతూ విద్యా ర్థులు ఈ విద్యా సామాగ్రిని ఉపయో గించుకుని విద్యలో అభివృద్ధిలోకి రావా లని అభిలాషించారు.తమ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని,ఇంకా మరింత మంది పేద,అనాథ విద్యార్థులకు నోట్స్ పుస్తకాలను పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అనిల్ కుమార్,మల్లెల శ్రీనివాసరావు, సొసైటీ సభ్యులు కృష్ణా రెడ్డి,జయమ్మ, కనకవల్లి, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ ఎత్తిపోతల పథకం భూమి పూజకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు10 :** మధిర మండలం వంగవీడు వద్ద నిర్మించనున్న జవహర్ లిఫ్ట్ ఎత్తిపోతల పథకానికి సోమ వారం జరిగిన శంకుస్థాపన భూమిపూజ కార్యక్రమానికి మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులుభారీగా తరలివెళ్లారు.నాయకులు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి ట్రాక్టర్లు,ఆటోలు,ద్విచక్ర వాహనాల ద్వారా జనసమీకరణచేశారు. ర్యాలీకార్యక్రమాన్ని ప్రారంభించేందుకు మీన వోలువచ్చిన అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు మల్లు నందినిని మండల కాంగ్రెస్అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావులు అన్ని గ్రామాలనుండి మీనవోలుచేరిన నాయకు లు,కార్యకర్తలతో కలసి గజమాలతో సత్క రించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూపది సంవత్సరాల కాలం తెలంగాణా రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతంలోని సాగర్ ఆయకట్టు రైతు లకు సాగర్ జలాలు పంట పొలాలకు సకాలంలో అందించే విషయం గురించి పట్టించుకోలేదనిఅటువంటి సమయంలో మన నాయకుడు భట్టి విక్రమార్క భగీరథ ప్రయత్నం మొదలు పెట్టారని అన్నారు. ఎందరో రాజకీయ నాయకులు చేయలేని అపర భగీరథ ప్రయత్నం భట్టి విక్రమార్క సాధించారని అన్నారు.ఈ భూమిపూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వచ్చిన నాయకులు కార్యకర్తలకు ధన్య వాదాలు తెలిపారు.అనంతరం జండా ఊపి వాహనాలర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,చావా రామకృష్ణ,శీలం శ్రీనివాస రెడ్డి, బొగ్గుల గోవర్ధన రెడ్డి,అనుమోలు వెంకట కృష్ణారావు,మల్లెల లక్ష్మణరావు,పంబి సాంబశివరావు,కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకటనర్సయ్య,గంటా తిరుపత మ్మ,వెన్నపూసకృష్ణారెడ్డి,శీలంవెంకటరామి రెడ్డి,షేక్ ఇస్మాయిల్,మొగిలి అప్పారావు, రాజీవ్ గాంధీ,పసుపులేటి వెంకట నారా యణ,దేవరకొండ శ్రీనివాసరావు,బాబు రావు,రామిరెడ్డి, జానీ భాష తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.







# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 10 :** కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు మేనకోడలు దేవికా రాణి - జయంత్ పెళ్లి వేడుకలో ముఖ్య అతిథిగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపి టిసి రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,తోటకూ రి శివయ్య,షేక్ ఫత్తే అహ్మద్,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం హరిత గార్డెన్స్ లో జరిగిన ఈ వివాహ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ డైరెక్టర్ చిగురు ప్రభాకర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ వేణు,మండల కాంగ్రెస్ నాయకులు నల్ల మోతు వెంకట నరసయ్య,వంకాయలపాటి సత్య నారాయణ,వడ్డే వెంకటయ్య తదితరులు పాల్గొ ని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య,మల్లిబాబు యాదవ్

**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 10 :** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కామేపల్లి మండల మాజీ జడ్పిటిసి సభ్యులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూ వరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఇటీవల మరణించిన వారి కుటుంబా లను పరామర్శించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బాదావత్ నాగరాజు కుమారుడుజయంత్ రుషి(2) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మరణించ డంతో ఐదవ రోజు నిర్వహిం చిన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు మల్లి బాబు యాదవ్ పాల్గొని బాలుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.అతి చిన్న వయసులో బాలుడు మరణించడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలించిందని,ఆ లోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు.అంతకుముందు కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన లేతాకుల మహబూబ్ రెడ్డి – అరుణ ల కూతురు భవిత– సునీల్ రెడ్డి( కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన వడియాల వెంకటరెడ్డి – లేటు పద్మ ల కుమారుడు) ల వివాహం కె ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన చెరుకూరి వెంకన్న –అనసూర్య ల కూతురు,కామేపల్లి మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు మేనకోడలు దేవికా రాణి –జయంత్ చౌదరి ( కారేపల్లి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన గాలి వెంకట రంగారావు రమాదేవి ల



కుమారుడు) ల వివాహం హరిత గార్డెన్స్ ఖమ్మంలో వైభవంగా జరిగింది. పండితాపురం గ్రామానికి చెందిన వేముల బుచ్చాలు – ఎల్లమ్మల కుమారుడు నాగేంద్రబాబు సంస్మరణ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఇంకా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల లో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్,బానోత్ నరసింహ నాయక్,మేకల మల్లిఖార్జున్ రావు,గుజ్జర్లపూ డి రాంబాబు,బానోత్ వీరనాగులు,భూక్యా వీరన్న, భూక్యా రవి,గుగులోత్ నగేష్, దారవత్, ప్రేమ్,శీలం పుల్లయ్య,పాటిబండ్ల ప్రసాద్, భూక్య నాగేంద్రబాబు, అంబడిపూడి సత్యం,చల్ల మల్లయ్య, బానోత్ శ్రీను, గుగులోతు కిషన్, దేరంగుల తిరపయ్య,రాయల నాగ శంకర్,జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతుల జాబితా ప్రదర్శన

- పంచాయతీ నోటీసు బోర్డులపై అర్హులు కానీ
- రైతుల జాబితా ప్రదర్శన
- రైతు బీమా కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి
- కామేపల్లి ఏవో బి.తారా దేవి




**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 10 :** కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల, బర్లగూడెం,కొమ్మినేపల్లి,మద్దులపల్లి,కామేపల్లి, గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయలలో రైతు బీమా పథకానికి సంబంధించి కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతుల వివరాలు,59 సంవ త్సరాల కంటే ఎక్కువగా ఉన్న అర్హత లేని రైతుల పేర్లు తో కూడిన జాబితాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నోటీసు బోర్డులపై ప్రదర్శించారు.రైతులు నోటీసు బోర్డుపై ఉంచిన జాబితాను పరిశీలించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్యా తారా దేవి కోరారు.ఈ కార్యక్రమంలో పొన్నెకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.ఉష,కొమ్మినేనిపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి.భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్,రైతులు భూక్యా బీమా,బోడా మంగ్యాజీ నాయక్,హట్కర్ రాంబాబు,మాలోత్ బావ్ సింగ్, బి.లక్ష్మీనారాయణ,కాట్రాల రాం బాబు,సుంకిరెడ్డి దామోదర్ రెడ్డి,నూకల మల్ల య్య, కొర్ర రాములు,అజ్మీర రాజు,శేషయ్య తది తరులు పాల్గొన్నారు.తొలుత రైతు బీమా దరఖాస్తులపై ఏవో తారా దేవి పలు సూచనలు చేశారు.5 జూన్ 2025 నాటికి కొత్తగా వచ్చిన పట్టాదారు పాసు పుస్తకం కలిగి, వయసు 18 నుంచి 59 ( 14.8.1966 నుండి 14.8.2007 మధ్య జన్మించిన వారై ఉండాలి)సంవత్సరాల వయసు కలిగిన రైతులు రైతు బీమా పథకం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమ పథకానికి దరఖాస్తు చేసుకోవా లని కోరారు.గతంలో రైతు బీమా చేయించుకు న్న రైతులు బీమా లో మార్పులు చేర్పులు ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం చివరి తేదీ ఈనెల 12 అన్నారు.13న రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేయుటకు ఆఖరి తేదీ అని పేర్కొన్నారు.

ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు పత్రానికి రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,నామిని ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార్ కార్డు లో 18 సంవత్సరాలు నుంచి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతు లు మాత్రమే రైతు భీమా కొరకు దరఖాస్తు చేసు కోవాలని కోరారు.

## జాస్తిపల్లిలో వైభవంగా బోనాల పండుగ

- ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మహిళలు
- శ్రావణమాసం సందడితో ఆధ్యాత్మిక వాతావరణం

**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 10 :** కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి గ్రామస్తు లు బోనాలు సమర్పించారు. మహిళలు బొడ్రాయి వద్ద పూజలు చేసి,భారీ ప్రదర్శనగా ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించారు.అమ్మవారికి మొక్కులు చెల్లించి భక్తిని చాటుకున్నారు.వైభవంగా నిర్వహించిన శ్రావణమాసం బోనాల పండుగ కార్యక్రమంలో మహిళలు,గ్రామ పెద్దలు తోటకూరి శివయ్య,మల్లెంపా టి శ్రీనివాసరావు,దేవేండ్ల రామకృష్ణ,ఉప్పలపాటి శ్రీనివాసరావు,మాజీ ఉపసర్పంచ్



బత్తుల పుల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాయల భాస్కర్ రావు, తోటకూరి సత్యమయ్య,మేకల అశోక్, దేవేండ్ల కృష్ణయ్య, దేవేండ్ల నాగేశ్వరరావు, చల్ల మల్లయ్య, చల్లా కృష్ణ,బత్తుల రాంబాబు, రాయల వీరన్న, చల్లా లక్ష్మయ్య,ఎర్రబోయిన కృష్ణ, తమ్మిశెట్టి సంపత్ కుమార్, బత్తుల మల్లయ్య,దేవేండ్ల కొండ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. బోనాల ఊరేగింపు, పూజా కార్యక్రమాలతో గ్రామంలో కోలాహాలం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుకు పోట్రు ప్రవీణ్ జన్మదిన శుభాకాంక్షలు





**తల్లాడ, నవభూమి, ఆగష్టు10:** బి ఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ యువజన నాయకులు పోటు ప్రవీణ్ తల్లాడ మాజీ ఎంపీపీ దుర్గా శ్రీనివాస్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం సాయంత్రం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి విచ్చేసి మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు గృహానికి విచ్చేసి

## 'దండి'కి మద్దులపల్లి సిపిఐ శాఖ నేతలు శుభాకాంక్షలు

-మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువతో సత్కారం



**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగష్టు 10:** సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కు మద్దులపల్లి సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఏదులాపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలువలతో సత్కరించారు. అలాగే 32వ డివిజన్లోని బాల గణేష్ నగర్, 29 వ డివిజన్లోని బి.బి.ఆర్, అవేర్ కాలనీవాసులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు కలిశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్న%శీ% రంగారావు, వెంపటి సురేందర్, శాఖ సెక్రటరీ శ్రీరాములు, నాయకులు ఎస్ కే జానీ, కొప్పుల మంగయ్య, శ్రీరాముల కృష్ణ, వనపర్ల ఉపేందర్ ,మదన్, జ్ఞానేశ్వర్, చారి, దండి బాబు తదితరులు పాల్గొన్నారు

## నేడు నిరుద్యోగ కళాకారుల సమస్యలపై రాష్ట్ర నాయకుల సమక్షంలో చర్చ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగష్టు 10 :** నిరుద్యోగ కళాకారులకు విజ్ఞప్తి అనువోజు వెంకన్న పిలుపు మేరకు నేడు 11–ఆగస్టు 25 ఉదయం 9–30 గంటలకు మాదాపూర్ లో గల సంస్కృతి క సారధి ఆఫిస్ కి ప్రతి ఒక్క నిరుద్యోగ కళాకారులు హాజరై మన సమస్యల గురించి రాష్ట్ర నాయకుల సమక్షంలో చర్చ జరుగును తప్పని సరిగా రాగలరని ఆయన కోరారు

## పెద్ద తండాలో తేజ్ వేడుకలు



**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 10 :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండలో తీజ్ సంబురాలను బంజారాలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. దీనికి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, మండల సమితి సభ్యులు దండి రంగారావు, షేక్ జానీ, సైదులు, గడ్డ, అశోకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రూపాయి కూడా తాకలేదు

### నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ శ్రీను

### కానిస్టేబుల్ అనిల్, ఎస్ఐ లింగంను అభినందించిన సీఐ రాజశేఖర్‌రెడ్డి




**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 10 :** మరచిపోయిన బ్యాగులో ఉన్న లక్ష రూపాయలకు పైగా నగదును యథాతథంగా యజమానులకు అందించి ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట లెనిన్‌నగర్‌కు చెందిన లావణ్య, రామకృష్ణ ప్రియ అనే అక్కాచెల్లెలు ఆగస్టు 10న షాపింగ్ నిమిత్తం రాపిడో ఆటో బుక్ చేసుకుని కెపిహెచ్‌బీ రోడ్ నంబర్ 1 వద్ద దిగారు. ఈ క్రమంలో వారు తీసుకెళ్లిన బ్యాగును ఆటోలోనే మరిచిపోయారు. వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణం స్పందించిన పోలీసులు ఆటో డ్రైవర్ శ్రీనును సంప్రదించి స్టేషన్‌కు పిలిపించారు. బ్యాగులో ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఉండగా, ఒక్క రూపాయి కూడా తాకకుండా శ్రీను క్షేమంగా అప్పగించాడు. పోలీసుల సమక్షంలో బ్యాగు, నగదును బాధితులకు అందజేశారు. ఈ సందర్భంలో సీఐ రాజశేఖర్‌రెడ్డి, పీసీ అనిల్, ఎస్ఐ లింగంను అభినందించారు. బాధితులు కేపీహెచ్‌బీ పోలీసులకూ, డ్రైవర్ శ్రీనుకూ కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన శ్రీనును స్థానికులు మెచ్చుకున్నారు.

## ఆలయ కమిటీ ఆహ్వానం



**ఉప్పల్ -నవభూమి-** ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హర హర కళా క్షేత్రం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, బ్రమరంభ సమేత మల్లికార్జున స్వామి ఆలయం కాప్రా తాటక తీరం లో జరిగిన కల్యాణ మండపం పునర్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## జమలాపురంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు





**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు10:** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి గ్రామ స్తులు ఆదివారం ఘనంగా బోనాలను సమర్పించారు.గ్రామంలో గత మూడు రోజుల నుండి ప్రతి ఇంటి నుండి అమ్మ వారికి జలబిందెలతో నీళ్లుపోసి జలాభి షేకం చేశారు.ఆదివారం ఉదయం నుండి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంఅంతాఆడపడుచుల రాకతో సందడినెలకొంది.శ్రావణమాసం లో ముత్యాలమ్మకు చేసేపూజలు బోనాల కార్యక్రమం గ్రామ పెద్దకాపు ఇంటి వద్ద నుంచి మొదలవుతుంది.కానీ ఈ సంవ త్సరం పెద్దకాపు కుటుంబానికి మైల రావ డంతో అమ్మవారికి ఆనవాయితీగా పెద్ద కాపు ఇంటి నుండి వచ్చే పసుపు-కుంకములు,ఫలహారాలు,పిండి వంటలు,సారే, మొదటి పూజ,మొదటి బోనం,లాంటి కార్యక్రమాలను గ్రామ పెద్దలైన ఖమ్మం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతుల ఇంటి నుండి తీసుకొని వచ్చారు.ఈ సంవ త్సరంముత్యాలమ్మబోనాలజాతరఖర్చుఅంతా తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులువితరణతో నిర్వ హించారు.గ్రామంఅంతా ప్రతిఇంటి నుండి అమ్మవారికి పసుపు కుంకుమలు,పండ్లు, గాజులు,కొత్త బట్టలు,పిండివంటలు, డప్పులు,బ్యాండ్ మేళాలు,యువకుల డాన్సుల మధ్య బోనాలనుతీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు.ఆల యానికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆడ మగ తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామస్తులుపెద్దఎత్తున పాల్గొన్నా రు.

## వరద ప్రభావిత ప్రాంతాలు అమీర్ పేట్

## బుద్ధ నగర్, మైత్రి వనం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 10 :**ఆకస్మిక పర్యటన బుద్ధనగర్ లో డ్రైన్ సిస్టంను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసిన సీఎం కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ ఎక్కువ ఎత్తులో ఉండటంతో ఇరుకుగా మారి వరద తీవ్రత పెరుగుతోందన్న సీఎం వెంటనే డ్రైనేజీ సిస్టంను స్ట్రీమ్ లైన్ చేసి, వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని అధికారులకు సూచించిన సీఎం పక్కనే ఉన్న గంగూబాయి బస్తీ కుంటను కొంతమంది పూడ్చి వేసి పార్కింగ్ కు వినియోగిస్తున్నారని సీఎంకు పిర్యాదు చేసిన స్థానికులు గంగూబాయి కుంట ప్రాంతాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం ఒక ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం ఇటీవల వరద నీరు నిలిచిపోయిన మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీలించి స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం శాశ్వత పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం





## జవహర్ ఎత్తిపోతల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భట్టి







